# 57

# “నా ప్రజలారా, మీరు దానిలోనుండి వెలుపలికి రండి”

## (18:4, 5, 8, 10)

“దేవుని విమోచనా కార్యక్రమంలో, చరిత్ర అంతటియందు తాను ఏర్పరచుకొన్న వారిని వేరుగా ఉండమనే పిలుపు ఉంది. ‘నీ దేశమునుండి నేను చూపించు దేశమునకు బయలువెళ్లుమని’ దేవుడు అబ్రాహామునకు ఆజ్ఞాపించినది యూదా జాతికి ఆరంభంలోనే ఉంది ([ఆదికాండము] 12:1).”[1]

“వెలుపలికి రమ్మనే” పిలుపు బైబిలు అంతటిలో కన్పిస్తుంది: తన కుటుంబాన్ని సమకూర్చుకొని సొదొమను విడిచి పారిపొమ్మని దూతలు లోతుకు తెలిపారు (ఆదికాండము 19:12, 13). కోరహు యొక్కయు అతని సహ తిరుగుబాటుదారుల యొక్కయు గుడారములను విడిచిపొమ్మని మోషే ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించాడు, “మీరు వారి పాపములన్నిటిలో పాలివారై నశింపకయుండునట్లు వారికి కలిగినదేదియు ముట్టకుడి అని ఆ సమాజముతో అన్నాడు” (సంఖ్యాకాండము 16:26). “బబులోనునుండి బయలువెళ్లుడి” (యెషయా 48:20); “పోవుడి, పోవుడి, అచ్చటనుండి వెళ్లుడి అపవిత్రమైన దేనిని ముట్టకుడి దానియొద్దనుండి తొలగిపోవుడి” అని యెషయా ఇశ్రాయేలీయులకు ఆనతి యిచ్చాడు (యెషయా 52:11ఎ). యిర్మీయా కూడ అదే తెలియజేశాడు: “మీరు దాని దోషములలో పడి నశింపకుండునట్లు బబులోనులోనుండి పారిపోవుడి” (యిర్మీయా 51:6ఎ). క్రొత్త నిబంధనలో వేరుచేయబడుట అనే కేకను ప్రతిధ్వనింపజేశాడు: “ ‘కావున మీరు వారి మధ్యనుండి బయలువెడలి ప్రత్యేకముగా ఉండుడి,’ ‘అపవిత్రమైన దానిని ముట్టకుడని’ **ప్రభువు** చెప్పుచున్నాడు” (2 కొరింథీయులకు 6:17).

ఈ విధంగా ప్రకటన 18లో, దూత బబులోను నాశనాన్ని ఎదురు చూస్తూ ఎరుకైన ఆనతినే యిచ్చాడు:

> మరియు యింకొక స్వరము పరలోకములోనుండి ఈలాగు చెప్పగా వింటిని – “నా ప్రజలారా, మీరు దాని పాపములలో పాలివారు కాకుండునట్లును, దాని తెగుళ్లలో ఏదియు మీకు ప్రాప్తింపకుండునట్లును దానిని విడిచి రండి. దాని పాపములు ఆకాశమునంటుచున్నవి, దాని నేరములను దేవుడు జ్ఞాపకము చేసికొనియున్నాడు” (4, 5 వచనాలు).

ఈ వచనాల మీద కామెంట్ చేస్తూ, Leon Morris యిలా రాశాడు, "ఈ పిలుపు దేవుని ప్రజలకు సర్వోత్కృష్టముగా ప్రాముఖ్యమైనది. ... ఒక విధంగా ఈ విన్నపం ఈ అధ్యాయమంతటికి తాళపు చెవియైయుంది."[2] ఈ ప్రాముఖ్యమైన హెచ్చరికను బాగా గ్రహించాలంటే, దీన్ని గూర్చి మనం పలు ప్రశ్నలు అడుగుదాం.

## ఏమిటి?

మొదట, "బయటికి రమ్మనే" ఈ పిలుపు దేని లేక ఏ ఆవశ్యకతను కలిగిస్తుంది? చెప్పబడిన కొన్ని ఉదాహరణలలో, ఒక ప్రత్యేకమైన చోటును విడిచి రమ్మని అక్షరార్థంగా సవాలు విసరబడింది. (ఆదికాండము 12:1, 4 చూడు.) తరచుగా, దేవుని ప్రజలకు ఆలాటి ఆజ్ఞ యివ్వబడడంలో, ఆ చోటనున్న జనులతో పాటు నాశనం కాకుండుటకు. లోతు సందర్భంలో, అతడును అతని కుటుంబము వెడలిపోకుండినట్టయితే, సొదొమ గొమొఱ్ఱాల గతి వారును అనుభవించవలసి వచ్చియుండేది (ఆదికాండము 19:12, 13). కోరహు మీదికిని, తన సహ తిరుగుబాటుదారుల మీదికిని దేవుని ఉగ్రత వచ్చినప్పుడు, కుట్ర చేసినవారందరి గుడారాలను భూమి మ్రింగివేసింది (సంఖ్యాకాండము 16:23-34).

"వెలుపలికి రండి" అనేదానికి క్రొత్త నిబంధన ఉదాహరణ, యెరూషలేమును గూర్చి ప్రభువైన యేసు తన శిష్యులకు తెలిపిన మాటల్లో కన్పిస్తుంది: "మరియు నాశనకరమైన హేయ వస్తువు నిలువరాని స్థలమందు నిలుచుట మీరు చూచునప్పుడు [రోమా సైన్యము పట్టణాన్ని ముట్టడించడం అపొకలిప్టిక్ రూపంలో] - చదువువాడు గ్రహించుగాక - యూదయలో ఉండువారు కొండలకు పారిపోవలెను" (మార్కు 13:14). యెరూషలేము కూలిపోయినప్పుడు, యూదులలోనుండి క్రైస్తవులైనవారు పట్టణపు గతినుండి తప్పించుకొనడానికి పెల్లాకు పారిపోయినట్టు చరిత్రకారులు మనకు తెలుపుతున్నారు.

అందువలన, భౌతికంగా క్రైస్తవులు రోమా పట్టణాన్ని విడిచి పోవడమనే ఆలోచన ప్రకటన 18:4లోని విన్నపంలో చేర్చబడియుండడానికి అవకాశముంది. దాని లాగుడుకు వారు లోనైయ్యేలా తమ్మును తాము కనుగొన్నప్పుడు - లేదా పట్టణం నాశనం చేయబడబోయేటప్పుడు - దానిలోనుండి బయటికి వెళ్లడం అది సమయం.

ఏదియెలాగున్నా, తరచుగా, స్థానికులచే ప్రతికూలంగా ప్రభావితులు కాకుండ నిరాకరించడం - "వెలుపలికి రమ్మనడంలో" అర్థం. బబులోనులోనుండి వెలుపలికి రమ్మని యెషయా, యిర్మీయాల విన్నపాల్లో యిది దాగియుంది: బబులోనుకు కొనిపోబడిన వారు, అక్కడే వేళ్లు నాటించుకునిపోయేలా వృద్ధిపొందారు. అన్యుల యొక్క ఆచారములలో పాలుపొందనారంభించారు. వారి సూత్రాలు జారిపోతున్నాయి; లౌకికము లోపలికి దిగుతుంది; వారు "జీవిస్తారు యితరులను జీవింపనిస్తారు."[3] "వెలుపలికి రండి" అని ప్రవక్తలు పిలిచేవారు - మరో మాటల్లో, బబులోను జీవిత విధానంచే అపవిత్రపరచబడ కూడదు అనేది అందలి ఆశయం.

2 కొరింథీయులకు 6లో పౌలు గుద్ది చెప్పుతున్న సంగతి యిదే. ఏ పాపపు జీవిత విధానాన్ని వారు విడిచి వచ్చారో ఆ జీవిత విధానానికి లాగుకొనిపోయే సంబంధ

బాంధవ్యాల్లో చిక్కుబడకండని కొరింథులోనున్న క్రైస్తవులను ప్రేరేపించాడు:

> మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు? క్రీస్తునకు బెలియాలితో ఏమి సంబంధము? అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది? దేవుని ఆలయమునకు విగ్రహములతో ఏమి పొందిక? మనము జీవముగల దేవుని ఆలయమైయున్నాము; అందుకు దేవుడీలాగు సెలవిచ్చుచున్నాడు. నేను వారిలో నివసించి సంచరింతును, నేను వారి దేవుడనై యుందును వారు నా ప్రజలైయుందురు – కావున మీరు వారి మధ్యనుండి బయలువెడలి ప్రత్యేకముగా ఉండుడి; అపవిత్రమైనదానిని ముట్టకుడని **ప్రభువు** చెప్పుచున్నాడు; ... (2 కొరింథీయులకు 6:14–17).

ఇది ప్రకటన 18:4లోని ప్రాథమిక ఒత్తిడియైయుంది: "బబులోనును" క్రైస్తవులు ఉద్వేగంగాను, మానసికంగాను, ఆత్మ సంబంధంగాను "విడిచిపోవలసి" యుంటారు. William Hendriksen బబులోనును విడిచి పెట్టడమంటే, "దాని పాపములలో పాలివారు కాకుండడం దాని లాలనలచే గాని ఆకర్షణమైనవాటిచేత గాని వలలో చిక్కుబడక యుండడం."[4] William Barclay ఏమన్నాడంటే, "లోకంలోనుండి క్రైస్తవుడు వేరై ఉండడం అత్యవసరం" "బబులోనును విడిచి పెట్టమనే" మాటల్లో తెలుపుతున్నాయి.[5]

"లోకంనుండి వేరుచేయబడినవారమై" ఉండడమంటే, తరువాత ఆకాశపు ఓడలో ఎగిరి పోవాలని గాని, మనం వెళ్లి సన్యాసుల మఠంలో చేరాలని గాని దాని అర్థం కాదు. తన శిష్యులు లోకంలో ఉండాలని, అయితే "లోక సంబంధులు కాకుండ" ఉండాలని ప్రభువైన యేసు నొక్కి చెప్పారు (యోహాను 17:14–18). "వేరుగా ఉండడమంటే" మన విలువలను మన ప్రమాణాలను లోకం మనకు ఆదేశించేలా అనుమతించ కూడదని దాని భావం. Barclay యిలా అన్నాడు: "అది లోకంలోనుండి విరమించుకొనడం కాదు; లోకంలోనే వ్యత్యాసంగా జీవించడమనేది ప్రశ్న."[6] Merrill C. Tenney ఏమన్నాడంటే, "ఇతరులతో కలిసియుండడానికి విశ్వాసులు యిష్టపడక నిరాకరించాలని దేవుని పిలుపు యొక్క అర్థం కాదు, లేదా 'నీకంటే పరిశుద్ధుడననే తత్వాన్ని' కలిగియుండడం కాదు. వారు వేరైనవారుగా ఉండాలనేది ఆయన ఉద్దేశం."[7]

క్రొత్త నిబంధనలో తేటగా ఉపదేశింపబడింది ఏదైనా ఉంటే, క్రైస్తవులు వేరైనవారై ప్రత్యేకమైనవారుగా ఉండడమే. ప్రకటనతో చేర్చి క్రొత్త నిబంధనలో విశ్వాసులకు బహు సాధారణమైన పేరు "పరిశుద్ధులని"[8] అంటే, పరిశుద్ధమైన ఉద్దేశంకొరకు ప్రత్యేకపరచ బడినవారు.[9] "సంఘము" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం – ప్రభువైన యేసుతో నూతన సంబంధం కలిగియుండడానికి, లోకంలోనుండి పిలువబడినవారిని సూచిస్తుంది.[10] యాకోబు యిలా స్పష్టమైన భాషలో వ్రాశాడు, "... యీ లోకస్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును" (యాకోబు 4:4). Tenney యిలా రాశాడు:

> క్రైస్తవుడుగా ఒకడు క్రైస్తవేతరునికిని తనకును మధ్య అభిలాషలలోను ఉప వృత్తుల లోను, లక్ష్యము (గమ్యము)లలోను వ్యత్యాసాన్ని వివేచించువాడైయుండాలి. ...

> … లోకము దాసియేగాని యజమాని కాదు. దాని ఆదర్శాలను, వాడుకలను అనుసరించేవాడు కాదు గాని క్రైస్తవుడు లోకానికి సాక్ష్యమియ్య వెదకువాడైయుండాలి.[11]

"మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక … మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి" (రోమా 12:2ఎ) అని పౌలు హెచ్చరించాడు.

లోకపు విలువల విధానంనుండి, దాని ప్రమాణాలనుండి, దాని దృక్పథమునుండి మనం "బయటికి రావాలి." "మంచి నడవడిని చెరిపే దుష్ట సాంగత్యమునుండి మనం దూరంగా తొలిగిపోవాలి" (1 కొరింథీయులకు 15:33). లోకంలో విస్తరించిన అబద్ధ బోధనుండి మనం వెలుపలికి రావాలి (రోమా 16:17, 18; 2 యోహాను 9–11).

"వెలుపలికి రమ్ము" అనే ఆజ్ఞ కేవలం వ్యతిరేకతతో కూడింది మాత్రమే కాదని గ్రహించాలి. మనం బబులోనునుండి "బయటికి వచ్చేది" దేవుని యొద్దకు రావడానికే. (యిర్మీయా 3:22 చూడు.) క్రైస్తవులు "బబులోనుకు కాదు దేవునికే చెందినవారు. అబద్ధానికి కాకుండ సత్యానికే వారు సమర్పించుకున్నవారై యుండాలి; పవిత్రతకే గాని మూర్ఖ బుద్ధికి కాదు; దేవుని చిత్తానికే గాని సోమరి అవకాశవాదానికి కాదు."[12] ఒక పాత పాటలోని రెండవ చరణం మన జీవితాల కొరకైన దేవుని చిత్తాన్ని వ్యక్తపరచుతుంది:

> లోకపు వ్యర్థమైన బంగారు దుకాణం యొక్క
> ఆరాధననుండి యేసు మనలను పిలుచుచున్నాడు
> "క్రైస్తవుడా, నన్ను ఎక్కువగా ప్రేమించు" అని చెప్పి
> మనలను ఆపే ప్రతి విగ్రహమునుండి.[13]

"వారిలోనుండి బయలువెడలి ప్రత్యేకముగా ఉండుడి" అనే పరమ దేవుని ఆదేశాన్ని మనం లక్ష్యపెట్టినట్టయితే, "నేను మిమ్మును చేర్చుకొందును, మీకు తండ్రినైయుందును, మీరు నాకు కుమారులును కుమార్తెలునైయుందురు" అని ఆయన వాగ్దానం చేశాడు (2 కొరింథీయులకు 6:17, 18).

బబులోను యొక్క నివాసిగా ఉంటాడో లేక పరలోకపు పౌరుడుగా ఉంటాడో ప్రతి వ్యక్తి తనకు తాను నిర్ణయం చేసికోవాలి.[14]

## ఎందుకు?

రెండవ ప్రశ్న ఏమంటే "యోహాను పాఠకులు బబులోనులోనుండి వెలుపలికి వచ్చుట ఎందుకు అంత ప్రాముఖ్యమో?"[15] అనేక కారణాలు చెప్పవచ్చు, అయితే మన లేఖన భాగంలో రెండు యివ్వబడ్డాయి: మొదటిది, "దాని పాపములలో పాలివారు కాకుండునట్లు" ఆ పట్టణాన్ని విడిచి రమ్మని దూత తెలిపాడు. మనం దాన్ని అంగీకరించినా, అంగీకరించక పోయినా, పాపానికి ఒక విధమైన ఆకర్షణ ఉంటుంది. మహా వేశ్యను గూర్చి మాట్లాడుతూ, "సమ్మతింపజేయు దాని శక్తిని మనం తక్కువగా అంచనా వేయకూడదని" Michael Wilcock అన్నాడు:

"ఎంత చౌక, ఎంత తేలిక!" అని అంటూ 17:4 యొక్క మైమరపించు సౌందర్యానికి మనం వణికిపోవచ్చు – ఎందుకంటె మన యొద్దనుండి ఎదురు చూడబడింది అదేనని మనం అనుకుంటాం. కాని ఆచరణలో, అనుదిన జీవితంలో, ఆ ముత్యాలు ధూమ్రరక్తవర్ణము మరియు బంగారు పాత్ర భయంకరమైన ఆకర్షణ కలిగియుంది.[16]

లోకం యొక్క సైరన్ పిలుపుకు నీవు నేను లోబడుటకు శోధింపబడినట్లయితే, మొదటి శతాబ్దపు క్రైస్తవులు రెండంతలుగా శోధింపబడియుంటారు. "లౌకికంతో రాజీ పడాలనే శోధన హింసింపబడుతున్న సంఘం ఎల్లప్పుడు ఎదుర్కొంది. ఆ విధంగా శత్రుత్వంతో కూడిన పరిసరంలో జీవించే టెన్షన్ తగ్గుతుంది."[17] Morris యిలా అన్నాడు, "వారు హింసింపబడి ఎంతగా శ్రమపెట్టబడ్డారంటే, పట్టణంతో రాజీకి వచ్చే విధంగా దేవుని ప్రజలు బహుగా శోధింపబడియుంటారు. అప్పుడు వారి హింసలు మాని పోవడం మాత్రమే గాక, పట్టణం వారిని ధనవంతులుగాను, సౌఖ్యంగలవారిని గాను చేసియుండేదే."[18]

"బబులోను యొక్క దుర్గుణాలతో" యోహాను దినాలలోని క్రైస్తవులు రాజీ పడడానికి సిద్ధపడియుండే అవకాశముంది.[19] ఇంతకు విషయం ఏమిటి అని వారు అర్థం చేసికొనడం ప్రధానం. ఒకటేమంటే, బబులోను పాపంలో వారు సహవాసం కలవారైయుంటే, దేవుని పిల్లలని పిలువబడే హక్కును వారు కోల్పోతారు. పౌలు యిలా అన్నాడు, "నిష్ఫలమైన అంధకార క్రియలలో పాలివారైయుండకుడి ..." (ఎఫెసీయులకు 5:11ఎ). మరల, "పరుల పాపములలో పాలివారైయుండకుము" (1 తిమోతి 5:22బి; NIV).

బబులోను పాపంలో పాలుపొందితే వచ్చే మరియొక పర్యవసానం ఏమంటే, వారి నాశనంలో వీరు పాలుపొందుతారు: "వెలుపలికి రమ్మనుటలో" ఇవ్వబడిన రెండవ కారణమేమంటే – "దాని తెగుళ్లు వీరు పొందకుండడానికి." ఈ తెగుళ్లను వచనం 8 అవుట్‌లైన్ చేస్తుంది: "ఒక్క దినముననే దాని తెగుళ్లు, అనగా మరణమును దుఃఖమును కరవును వచ్చును; ... అది అగ్నిచేత బొత్తిగా కాల్చివేయబడును." రోము యొక్క గతిని గూర్చి అధ్యాయం 18 ఎలాటి సందేహాన్ని కూడ విడిచిపెట్టడం లేదు. అది లయపరచ బడుతుంది. అలాటి గతి వారికి పట్టకుండ ఉండడానికి, క్రైస్తవులు చెరిపే దాని అందచందాలను ప్రతిఘటించవలసియుంటుంది.

నేడు, లోకం యింకను దాని "గారడీని" జరిగిస్తునే ఉంది: గతించిపోయేదాన్ని శాశ్వతమైనట్టుగాను, స్వల్పమైనది అత్యవసరమైనట్టుగాను, అసహ్యమైనది హానిలేనిదైనట్టు గాను కన్పిస్తుంది. నేను అంగీకరించనిష్టపడే దానికంటెను నా జీవితం మీద లోకం ఎక్కువ ప్రభావాన్ని కనుపరచుతోంది: పాపమంటే ఒకప్పుడు ఉన్నంతగా నేను యిప్పుడు కలతచెందడం లేదు. "విషయాలకు" నేను హత్తుకొన్నాను; పాపులను హెచ్చరించడంలో నేను అంతగా చేయడం లేదు. నేను గుర్తుంచుకోవాలి – నీవు గుర్తుంచుకోవాలి – రోము ఎంత నిశ్చయంగా నాశనం అవ్వడానికి ముందుకు సాగిందో, అంతగా "లోకమును దాని ఆశయు గతించిపోవును" (1 యోహాను 2:17). ప్రకటన 18 ఒక ప్రకటన చేస్తుంది, దాన్ని మనం లక్ష్యపెట్టాలి. Hendriksen నొక్కి చెప్పుతున్నాడు,

> సంతోషమే పిచ్చిగాగల అహంకారపు లోకం, చెరిపేసే భోగములు ఉల్లాసము లన్నింటితో, క్రైస్తవ విరోధమైన దాని తత్వశాస్త్రము నాగరికత అంతటితో, శరీరము యొక్కయు మనస్సు యొక్కయు కోర్కెలననుసరించి జీవించుచూ దేవుని విసర్జించేవారితో నిండియున్న జనసమూహాలు నశించిపోతాయి.[20]

ప్రకటన యొక్క తొలి పాఠకులు ఎంత నిశ్చయంగా హెచ్చరింపబడ్డారో అంతే నిశ్చయంగా నేను ఈ హెచ్చరికను రెండంతలు చేయాలి: దేవుని ఇష్టాన్ని ప్రీతిని నేను అనుభవించాలంటే, "నేను బయటికి వచ్చి ప్రత్యేకంగా ఉండాలి." దేవుని ఉగ్రతను నేను తప్పించుకోవాలంటే, పాపపు గూడులోనికి నేను చిక్కుకొనకుండాలి (ఆకర్షింపబడక యుండాలి).

నేను ఈ సవాలును గూర్చి ఆలోచిస్తుండగా, "నా దేవా, నా సహాయమునకు త్వరపడి రమ్ము దేవా నాకు దూరముగా ఉండకుము" అని కీర్తన రచయితతో నేను ఎలుగెత్తి ఏడ్వగలను (కీర్తన 71:12).

## ఎవరు?

మూడవ ప్రశ్న "ఎవరు?" అనేది: ఈ విన్నపం ఎవరికి చేయబడింది? "నా ప్రజలారా" అని లేఖనం అంటుంది. ఇది ప్రాథమికంగా క్రైస్తవులను సూచిస్తున్నట్టు ఎక్కువ మంది అంగీకరిస్తారు. క్రైస్తవులకు వ్రాస్తూ పేతురు యిలా అన్నాడు, "మీరు ... దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు. ఒకప్పుడు ప్రజగా ఉండక ఇప్పుడు దేవుని ప్రజయైతిరి" (1 పేతురు 2:9, 10).

ఒకప్పుడు, రోములో అనేకమంది క్రైస్తవులు నివసించేవారు (రోమా 16), అక్కడ వారు "అనేక సంవత్సరములనుండి" వశించుచున్నారు (రోమా 15:23). రోము యొక్క ప్రభావం లోకంలోనికి మెల్లమెల్లగా జొరబడిపోయినందున, కేవలం ఆ పట్టణంలోనున్న క్రైస్తవులకే అది వర్తించడం గాక, ప్రతి స్థలంలో ఉన్న క్రైస్తవులందరికి అది వర్తిస్తుంది.

"ఈ పట్టణములో నాకు బహు జనమున్నది" అని ప్రభువు కొరింథును గూర్చి పౌలుకు తెలిపినప్పుడు (అపొస్తలుల కార్యములు 18:10).[21] కొరింథులో యథార్థమైన మంచి హృదయాలు ఏవో దేవునికి తెలియును (లూకా 8:15). "నా ప్రజలారా" అనే ప్రయోగము కూడ ఆలాగే వ్యాఖ్యానించబడింది. అంటే, రోములో ఉన్నవారు సువార్తకు కొరింథులోనివారివలె తెరువబడినవారు – అనేది వారి భావన. అక్కడ నిలిచి పౌలు ప్రకటిస్తూ ఉంటే అనేకులు రక్షింపబడతారని ఆయనకు తెలుసు: మహా గొప్ప హృదయ పరిశోధకునికి (1 దినవృత్తాంతములు 28:9), రోములో ఉన్న కొందరు రక్షింపబడతారని తెలుసు – మరియు ఆయన మాటలు వారికి ఆహ్వానముగా ఉద్దేశించబడ్డాయి.[22]

మొదట నేను ఈ వ్యాఖ్యానాన్ని చదివినప్పుడు, ఈ ఆహ్వానము పరిశుద్ధులకును, పాపులకును రెండు విధాలుగా చుట్టి వచ్చిందంటే నమ్మదగినదిగా నేను భావించాను. ఆ తరువాత నాకు రెండవ ఆలోచన వచ్చింది: ఆలాటి ఆహ్వానాన్ని నేను కూడ క్రమంగా యిస్తున్నాను. క్రైస్తవులు భక్తిపూర్వకమైన జీవితాలను కొనసాగించాలని నేను వారిని

ప్రోత్సహిస్తాను (అవసరమైతే పునరుద్ధరింపబడాలని చెప్పుతాను). అదే సమయంలో, విశ్వాసము, మారుమనస్సు, బాప్తిస్మము అనేవాటిగుండా క్రైస్తవేతరులను క్రైస్తవులుగా మార్చుకోవాలని ప్రోత్సహించుతాను (రోమా 10:9, 10; మార్కు 16:15, 16; అపొస్తలుల కార్యములు 2:37, 38). మరోవిధంగా చెప్పాలంటే, లోకంలోనుండి "వెలుపలికి వచ్చి," లోకానికి వెలుపటనే జీవించాలని అటు క్రైస్తవులను, యిటు క్రైస్తవేతరులను నేను కోరతాను.

నీవు ఎవరివైనను సరే, ఆత్మసంబంధమైన నీ స్థితి ఎట్టిదైనా, ప్రకటన 18:4 నీతో మాట్లాడుతుంది. "వెలుపలికి రమ్మని" దేవుడు నీతో చెప్పుతున్నాడు.

## ఎప్పుడు?

చివరి ప్రశ్న ఏమంటే "బయటికి రమ్మని దేవుడు వారిని ఎప్పుడు కోరుతున్నాడు?" విదితమైన జవాబేమంటే "తక్షణమే! ఇప్పుడే!"

18వ అధ్యాయంలో వెనువెంటనే అనే భావన వ్యాపించియుంది. మొదటి శతాబ్దపు ప్రకటన పాఠకులలో కనీసం కొందరైనా "ఈ అత్యవసరత అనే పరిస్థితిని గ్రహించక ఉంటారని" Leon Morris అంటాడు.[23] – అతడు రైటే అయ్యుండవచ్చు. తెగుళ్లు "ఒక్క దినాన" (8 వ.), "ఒక్క గడియలో" (10 వ.) రాబోతున్నాయి. ఆపద కొట్టినప్పుడు, సిద్ధపడడానికి సమయముండదు. సిద్ధపడవలసిన సమయం "యిప్పుడే."

"ఒక్క దినమున," "ఒక్క గడియ" అనే మాటలను అక్షరార్థంగా తీసికొనకూడదు – రోము కూలిపోవడం, తటాలున సంభవించుతుందనేది ఆ పదముల భావమై యుండవచ్చు – కాని అంతలోనే విపత్తు కొట్టవచ్చునని జీవితంగా పరిచయంగలవారికి బాగా తెలుసు. మహా విపత్తు ఒక్క దినములోనే రావచ్చునా?[24] వరదల మూలంగా తమకు కలిగియున్న సమస్తాన్ని కోల్పోయిన మధ్య చైనాలోని జనులను అడుగు. విపత్తు ఒక్క గడియలోనే వచ్చే అవకాశముందా? తీరాన్ని మహా భయంకరమైన పెను తుఫాను తాకి, సమస్తాన్ని పోగొట్టుకున్నవారిని అడుగు. భూకంపంచే తమ జీవితపు ఆశలన్నిటిని అడియాశలుగా మిగిల్చిపోయిన వారినడుగు. ఆపద ఒక్క క్షణములోనైనా తాకవచ్చు. ఇటీవలే, స్థానిక వార్తలను అందించేవారు యిలా ప్రచురించారు: "ఒక్క క్షణంసేపు" సిగరెట్ ముట్టించుకొనడానికి లారీ డ్రైవర్ తన దృష్టిని మరల్చాడు పోయే దిశ మారింది, రోడ్డు అంచున నిలిచియున్న రెండు కారులను మోదాడు, రోడ్డు మీద డ్యూటీ చేస్తున్న పోలీసును చంపాడు.

అది నీకు నిజమని తెలుసు: విపత్తు అనేది ఎక్కడైనా ఏ సమయములోనైనా సంభవించవచ్చు. "రేపేమి సంభవించునో మీకు తెలియదు మీ జీవమేపాటిది? మీరు కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరివంటివారే" (యాకోబు 4:14; KJV). ఈ సంఘటనను మీకు గుర్తుచేసేది భయపెట్టడానికి కాదు గాని, ఇప్పుడే సిద్ధపడండని మిమ్మును కోరడానికే. "ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనుకూలమైన సమయము, 'ఇదిగో ఇదే రక్షణ దినము' " (2 కొరింథీయులకు 6:2). "నేడు మీరాయన మాట వినినయెడల మీ హృదయములను కఠినపరచుకొనకుడి" (హెబ్రీయులకు 4:7). నీవు బాప్తిస్మం

పొందవలసి ఉంటే, యిప్పుడే చేయి. త్రోవ తప్పిన దేవుని బిడ్డగా నీవు పునరుద్ధరింప బడవలసి వస్తే, దాన్ని యిప్పుడే చేయి. నీవు సిద్ధపడియుంటే, "భవిష్యత్తును గూర్చి నీవు చిరునవ్వు వేస్తావు." (సామెతలు 31:25 చూడు.)

## ముగింపు

19 వందల సంవత్సరాల క్రిందట దేవుని మాటలు పలుకబడినప్పుడు – ఎంత యుక్తమైయున్నవో ఎంత అవసరమైయున్నవో – నేడును అవి ఆలాగే ఉన్నాయి: "నా ప్రజలారా, మీరు దాని పాపములలో పాలివారు కాకుండునట్లును, దాని తెగుళ్లలో ఏదియు మీకు ప్రాప్తింపకుండునట్లును దానిని విడిచి రండి" (4, 5ఎ వచనాలు). మొదటి శతాబ్దంలో రోము క్రైస్తవులను ఆకర్షించ ప్రయత్నించింది, లోకము నేడు మనలను చెరప ప్రయత్నిస్తుంది. ఈ క్రింద చెప్పబడిన పాట యొక్క తత్వం మనయందు అలవరచుకొందము,

> అవి ఎంత ప్రశస్తమైనవైనా;
> ఉపయోగించడంతో నశించిపోనివి భూమియందుండవు,
> అయినా నేను ఒక దేశానికి వెళ్లుతున్నాను:
> *పరలోకము నా కొరకు అంతా కలిగియుంది.*[25]

---

సూచనలు

[1]Robert Mounce, *The Book of Revelation,* The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 324. [2]Leon Morris, *Revelation,* rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 210. [3]ఈ పేరాగ్రాఫ్‌లో ఎక్కువ భాగం Jim McGuiggan, *The Book of Revelation,* Looking Into the Bible Series (Lubbock, Tex.: International Biblical Resources, 1976), 266నుండి సేకరింపబడింది. [4]William Hendriksen, *More Than Conquerors* (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 208. [5]William Barclay, *The Revelation of John,* vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1976), 152. [6]Ibid. [7]Merrill C. Tenney, *Proclaiming the New Testament: The Book of Revelation* (Grand Rapids, Mich.: Baker Book House, 1963), 93. [8]"పరిశుద్ధులు" అనే పేరు ప్రకటనలో 13 సార్లు కన్పిస్తుంది. [9]"పరిశుద్ధుడు" అనే మాటను గూర్చి "యోగ్యమైన గొఱ్ఱెపిల్ల" అనే పాఠం, ప్రకటన పుస్తకం 2లో కన్పించే ఫుట్‌నోట్ చూడు. [10]*Ekklesia* అనే సంయుక్త పదంనుండి "సంఘము" అనేది తర్జుమా చేయబడింది *(kaleo)* పిలుచుట *(ek)*లోనుండి "out" or "out of" అనే అర్థాలు గల మాటలు.

[11]Tenney, 91-92. [12]Ibid., 93. [13]Cecil F. Alexander, "Jesus Calls Us," *Songs of Faith and Praise,* ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1996). [14]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary,* vol. 2 (Wheaton, Ill.: Victor Books, 1989), 616 వాడిన పద ప్రయోగంనుండి ఈ ప్రతిపాదన తీయబడింది. [15]ఈ విన్నపాన్ని యిర్మీయా 51:6, 45లతో పోల్చి చూడు. [16]Michael Wilcock, *I Saw Heaven Opened: The Message of Revelation,* The Bible Speaks Today Series (Downers Grove, Ill.: Intervarsity Press, 1975), 166. [17]Mounce, 324. [18]Morris, 209. [19]Ibid., 210. [20]Hendriksen, 213.

[21]కొందరు రచయితలు హోషేయ 2:23కు కూడ రెఫర్ చేస్తారు, (నా ప్రజలు కానివారిని) అన్యజనులను ఒక దినమున "నా ప్రజలని" పిలుస్తానని ఉంటుంది. (ఇది రోమా 9:25, 26ల్లో, 1 పేతురు 2:9, 10ల్లో కోట్ చేయబడింది.) [22]అపొస్తలుల కార్యములు 18:10లో "నాకు బహు జనమున్నది" అనడంలో విశ్వాసము విధేయత లేకుండ "జనులు" రక్షింపబడతారనే అర్థం కాదు. రక్షింపబడడానికి వారు యింకను విని, విశ్వసించి, బాప్తిస్మం పొందవలసియుంది (అపొస్తలుల కార్యములు 18:8). ఆలాగే క్రైస్తవులు కాబోయేవారిని చేర్చినప్పుడు వారు రక్షింపబడక పూర్వం ప్రభువుకు లోబడవలసినవారై యుంటారు. [23]Morris, 210. [24]నీ శ్రోతలకు సంబంధించిన ఉదాహరణలను ఉపయోగించు. [25]Tillit S. Teddlie, "Heaven Holds All to Me," *Songs of Faith and Praise*, ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1996).

---

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. "బయటికి" రమ్మని దేవుని ప్రజలు చెప్పబడినప్పుడు, పాఠంలో యివ్వబడిన ఉదాహరణలను రివ్యూ చేయి. ఇతర ఉదాహరణలను నీవు ఆలోచించగలవా?
2. "బయటికి రండి" అని చెప్పబడినప్పుడు దేవుని ప్రజలు భౌతికమైన ఫలానా స్థలాన్ని విడిచిపెట్టవలసియుంటుందా? దానికి ఎల్లప్పుడు అదే భావమా?
3. 2 కొరింథీయులకు 6:14–7:1లో మనలో ప్రతి ఒక్కరికి యివ్వబడిన సవాలును చర్చించు.
4. దేవుని ప్రజలు వేరుగాను, ప్రత్యేకంగాను ఉండాలనడానికి ఈ పాఠం పలు లేఖన భాగాలను పేర్కొంది. ఇతరవాటిని నీవు ఆలోచించగలవా?
5. లోకానికి ఆకర్షణ ఉందని నీవు అంగీకరిస్తావా – డొంక తిరుగుడు ఆకర్షణ, అయిన ఆకర్షణే?
6. "లోక నటన గతించిపోతుందని" ఎరగడం శోధనను ఎదుర్కొనడంలో సహాయ పడుతుందా?
7. "నా ప్రజలారా" అనేదానిలో కేవలం క్రైస్తవులే చేర్చబడ్డారా, లేక కాబోయే క్రైస్తవులు కూడా చేర్చబడ్డారా (అపొస్తలుల కార్యములు 18:10లో వలె)?
8. సత్యాన్ని మనం నేర్చుకొన్న మీదట ఎంత త్వరలో మనం లోబడాలి?
9. విపత్తు ఎప్పుడైనా కొట్టే అవకాశమున్నందున, వెంటనే లోబడాలని పాఠం సలహా యిస్తుంది. విధేయతను ఆలస్యం చేయకుండడానికి ఏ యితర కారణాలను నీవు ఆలోచించగలవు?